# ఈ వారం శృంగారకథ

# కత్తి పదును

చింతల లక్ష్మణ్ గౌడ్ ముదిరాజ్

పుష్ప మనసు వాల్కెనోలా సెగలు గక్కుతోంది.
మోహాగ్నిలో కాలిపోతూ!
అణువణువు విద్యుత్ తరంగంలా కదిలిపోతోంది.
విరహవేదనతో!!
ఆమె యౌవనం వువ్విళ్ళూరుతోంది.
సుఖపారవశ్యం కోసం!!!

ఆ సమయంలో పుష్ప స్వైరిణిలా వుంది. నిద్రరాక మంచమ్మీద అటు ఇటూ దొర్లుతోంది. ప్రక్కన భర్త వున్నాడు కదిలిస్తే కసురుకుంటాడే మోనని భయం. అప్పటికే రెండుమ్మూడుసార్లు భర్తని లెప్పగొట్టడానికి ఎన్నో విఫలప్రయత్నాలు చేసి విసిగిపోయింది.

క్షణక్షణానికీ ఆమెలో మోహావేశం అధికమవ సాగింది.

కారణం...? "ఆ" పొందులేక దాదాపు పదిహేను రోజులవుతోందామెకు.

పుష్ప భర్త వివేక్. యురేఖా పార్మెస్యూటికల్ కంపెనీలో సేల్స్ రిప్రెసెన్‌టేటివ్. నెలలో దాదాపు పదిహేను రోజులు ఇంట్లో వుంటే పదిహేను రోజులు క్యాంప్‌లో వుంటుంటాడు. ఇంట్లో వున్నప్పుడు భార్యని పట్టించుకోడు. కారణం...? ఇంటి కూర కన్నా పొరుగింటి పుల్లకూర రుచి అనుకునే మనస్తత్వం వివేక్‌ది. బయటి రుచులు మరిగిన వివేక్‌కి ఇంటి కూర నచ్చటం ఎప్పుడో మానేసింది. తద్ఫలితమే భార్యని విస్మరించటం, కసురుకోవటం, నిరాశపరచటం అప్పుడప్పుడు అత్యవసర సమయాల్లో తప్ప!

చివరి ప్రయత్నంలా మరోమారు భర్తని కదిలించింది పుష్ప.

అతనిలో చలనం లేదు. శిలలా వున్నాడు వివేక్.

మెల్లిమెల్లిగా భర్త పైనున్న చేయిని ముందుకు కదిలించింది పుష్ప.

ఈసారి కూడా వివేక్‌లో కదలిక రాలేదు.

ఒకవేపు మోహం పెరిగిపోతోంటే మరోవేపు వుక్రోషం ముంచుకు రాసాగింది పుష్పకి. వుండ బట్టలేక, ఒక్కసారిగా భర్తని తనవేపు లాక్కుని మొహం నిండా ముద్దులు పెట్టసాగింది.

భార్య ఆ చర్యకి చిరాకు అనిపించిందతనికి. అది మామూలు చిరాకు కాదు. తనకి ఇష్టం లేని పని చేస్తే కలిగే చిరాకు అది. భార్యని ప్రక్కకి త్రోసేసి లేచి కూచున్నాడు వివేక్.

"ఏ... వ...ం... డి! ర... ం... డి!!" మత్తుగా మూలిగింది పుష్ప నిగ్రహించుకోలేని వుద్రేకంతో!

వివేక్‌లో అస్సలు స్పందన అనేదే లేదు. కారణం...?. అతని మనసంతా పద్మపై కేంద్రీకృతమై వుంది. అందుకే భార్య విరహాన్ని గ్రహించే స్థితిలో లేడతను.

మంచమ్మీది నుంచి లేచి కిటికీ వేపుకి వెళ్ళి నిలుచున్నాడు వివేక్.

భర్త ప్రవర్తనకి పుష్ప కళ్ళల్లో కన్నీళ్ళు రాలేవు. కోపంతో ఎరుపు జీరలొచ్చాయి! చివాల్న లేచి భర్త దగ్గరి కెళ్ళింది. అటో, ఇటో తేల్చుకోవాలనే వుద్దేశ్యంతో!

"అసలు... మీ... వుద్దేశం...? నా మీద... ప్రేమ... లేదా... లేక... మొహమెత్తి... పోయిందా??" ముక్కుపుటాలు అదురుతోంటే అక్షరమక్ష రం కూడబల్కుతూ అడిగింది పుష్ప!

భర్త మౌనం చూసి చిర్రెత్తుకొచ్చింది పుష్పకి.

"నా బాధని... అర్థం... చేసుకోరేం...? నేను మనిషినే...! మర... బొమ్మని... కాను... నాకు... కోరికలంటూ... వుంటాయి...!" హిస్టీరిక్‌గా అరవసాగింది.

పరిస్థితి విషమించుతోందని అనుకున్నాడు వివేక్. ఏదోకటి సర్దిచెప్పాలి. లేకపోతే! క్షణంలో తను పుష్పని వూరడించే వుపాయం ఆలోచించుకున్నాడు.

"అది కాదు పుష్ప! రేపు వుదయమే క్యాంపుకెళ్ళాలి... ఇప్పుడు అలసిపోతే వుదయం తొందరగా నిద్ర లేవలేను. అందుకనీ... అయినా... నేను భార్యని సముదాయించేడు వివేక్.

భర్త మాటలకి ఫ్లాట్ అయిపోయింది పుష్ప.

"నిజమే! ఆయన కష్టపడుతోంది ఎవరికోసం? నా కోసమే కదా! ఆయన నా కోసం కష్టపడిపోతోంటే నేనేమో శరీర వాంఛపై పాకులాడుతున్నాను. ఛీ! ఛీ!!" ఈ ఆలోచనతో తనపై తనకే అసహ్యం వేసింది పుష్పకి. వెళ్ళి పడుకుంది.

"హమ్మయ్య! గండం గడిచింది. రేపు వుదయమే క్యాంప్ పేరుతో హైదరాబాద్ వెళ్ళిపోవాలి. వారం రోజులు 'పద్మ'తో సరదాగా గడిపి రావాలి." పద్మతో పంచుకోబోయే సుఖాలను నెమరు వేసుకుంటూ నిద్రపోయాడు వివేక్.

అతి కష్టంమీద 'తాపాన్ని' చల్లార్చుకుంటూ నిద్రపోయింది పుష్ప.

ఆ రోజు రాత్రి కరిగిపోయింది. తనకేమీ సంబంధం లేనట్టుగా!

* * *

మరుసటి రోజు వుదయం!

"హైదరాబాద్‌లో క్యాంప్... వారం రోజులు పడుతుంది" భార్యతో చెప్పాడు వివేక్ ముక్తసరిగా!

మనసులో 'మదన' పడుతూన్న పైకిమాత్రం సంతోషం వ్యక్తపరుస్తూ భర్తని సాగనంపింది పుష్ప. వారం తరువాత 'భర్త సాన్నిధ్యాన్ని' తలచుకుంటూ!

తుళ్ళిపడే జలపాతం శీతల వాతావరణానికి, మంచుగా మారినట్టు, నిస్తేజంగా మారిపోయింది పుష్ప... ఒంటరి తనంతో!

* * *

రాత్రి తొమ్మిది గంటలకు హైదరాబాద్

చేరుకున్నాడు వివేక్. రైలు దిగగానే నేరుగా పద్మ ఇంటివేపుకు దారిపట్టాడతడు.

పద్మ జీవితం చాలా విచిత్రమైంది. 'నా' అనే వాళ్ళులేని వొంటరామె. పట్టెడు మెతుకుల కోసం, పాచి పనులకెళ్తే పాడుచేశారు కామాంధులు. పాచి పనుల కంటే పడుపు వృత్తే మేలమకుంది గుట్టుచప్పుడు కాకుండా గొప్పోళ్లకే తన శరీరాన్ని అమ్మసాగింది. అదే పద్మలో స్పెషాలిటీ!

పద్మ పరిచయం వివేక్‌కి విచిత్రంగా జరిగింది.

మొదటిసారిగా హైదరాబాద్ క్యాంప్‌కి వెళ్ళాల్సి వచ్చింది వివేక్‌కి. ఎక్కడ రూం తీసుకోవాలో? ఎక్కడెక్కడ తిరగాలో? సందిగ్ధంతో వున్నప్పుడు, సరిగ్గా అపుడే అతని సీనియర్ దేవుడిలా ప్రత్యక్షమయ్యాడు పద్మ అడ్రస్ ఇచ్చి చెవిలో చెప్పాడు. 'ఈ అమ్మాయి చాలా మంచిది. నీవు హైదరాబాద్‌లో వున్నన్ని రోజులు నిన్ను తన భర్తలా చూసుకుంటుంది. వచ్చేప్పుడు నీకు తోచినన్ని డబ్బులు ఇస్తే చాలు.'

అంతకు ముందే అక్రమ సంబంధాల 'మజా' తెలిసిన వివేక్ ఎగిరి గంతేశాడు.

సరిగ్గా అప్పటి నుంచి హైదరాబాద్‌లో క్యాంప్ వున్నా లేకపోయినా నెలలో వారం రోజులు పద్మ ఇంట్లో గడపడం వివేక్‌కి అలవాటై పోయింది. తను వచ్చే ముందు టెలిగ్రాం ఇస్తాంటాడు.

పద్మ ఇంటికి చేరుకున్నాడు వివేక్. వరండాలో లైట్ వెలుగుతోంది. తలుపుతట్టాడు. చిన్నగా తెరుచుకుంది తలుపు. లోపల్నుంచి గడియ లేని కారణంగా తెరుచుకుందా తలుపు. పరిచయమైన ఇల్లే కాబట్టి తడుముకోకుండా లోపలికెళ్ళాడు వివేక్. నేరుగా బెడ్రూంలోకే వెళ్ళాడు. గదంతా చీకటిగా వుంది. లైట్ స్విచ్ వేశాడు.

అంతే! ఒక్కసారిగా షాక్‌కి గురయ్యాడు వివేక్.

అతను అలాంటి దృశ్యం ఎన్నడూ చూల్లేదు కాబట్టి అంతలా నివ్వెరపోయాడతడు.

కారణం...? వివేక్ లైట్ స్విచ్ వేయగానే, గదంతా ట్యూబ్‌లైట్ వెలుగు పరుచుకుంది. ఆ వెలుగులో అతను చూసింది.

విశాలమైన మంచమ్మీద వెల్లకిలా పడుకునుంది పద్మ... దాదాపు నగ్నంగా!

తెల్లని ట్యూబ్‌లైట్ వెలుగులో వెన్నెల్లో రతీదేవిలా! కళ్ళు మెరిసేలా! కనురెప్పలు మూసుకుని శృంగార కలలు గంటున్నట్టుగా!

గులాబి రేఖల్లాంటి పెదాలు తేనెలూరుతున్నట్లుగా!

శంఖం లాంటి మెడపై నుంచి ఎత్తయిన స్తనాలపై వరకు పరుచుకున్న వొత్తయిన నల్లటి కేశాలు!

నల్లని కొండల్లా, మన్నని బ్రెస్ట్ నిక్క బొడుచుకుని!

ఆ క్రింద...

వొంపు తిరిగిన నాభి... వూపిరికి లయబద్ధంగా కదులుతూ!


తరువాత అందాలు......??

ఆ దృశ్యం వివేక్ శరీరంలోని రక్తాన్ని వుడికించేసింది. వేగంగా అటు ఇటు పరుగెడ్తొన్న రక్తం అతని అణువణువుని విచ్చుకునేలా చేసింది.

వొకే వొక్క జంప్ చేసి పద్మపైకి దూకాడు వివేక్. హఠాత్పరిమాణానికి వులిక్కిపళ్ళేదు పద్మ. కారణం...? ఆమె లీలగా అన్ని గమనిస్తూనే వుంది.

"ఏమిటి దేవిగారు..."

వివేక్‌ని మాట్లాడనివ్వకుండా అతని పెదాలను తన పెదాలతో ముడివేసింది పద్మ. నిమిషం పాటు స్క్వీజింగ్ చేసి వదిలింది.



# స్నేహగీతం



పేరు: ఎస్. కోటేశ్వర్‌రెడ్డి, చదువు: (ఇంటర్), వయస్సు: 19 సం.లు, హాబీలు: మయూరి చదవటం, వాలీబాల్ ఆడటం. అడ్రస్: ఎస్. కోటేశ్వర్ రెడ్డి, తండ్రి ఎస్. రాంరెడ్డి, అప్పరాల పోస్టు, వనపర్తి తాలూకా, మహబూబ్ నగర్ 509 110.



పేరు: వై.యస్. రాణి, హాబీలు: పుస్తకాలు చదవడం ప్రకృతి ఆరాధన, చదువు: బి.యస్.సి (ద్వితీయ), చిరునామా: ఇ.నెం.1 4 134/ఇ/బి/-ఏ, (నియర్) గీతా హోటల్, కమలా నెహ్రూ నగర్, మహబూబ్‌నగర్ 509 001



పేరు: టి. మంజుల, చదువు: ఇంటర్, వయస్సు: 19 సం.లు, హాబీలు: పత్రికలు చదవడం, స్నేహానికి ప్రాణం, పిల్లలతో ఆడుట, చిరునామా: టి. మంజుల, తండ్రి: గౌరయ్య, 14వ వార్డు, డోర్ నెం. 125, అరగొండ, చిత్తూరు జిల్లా 517 129.



పేరు: కె. ఉమ, వయస్సు: 14 సం.లు, చదువు: 8వ తరగతి, హాబీలు: చందమామ బుక్స్ చదవటం, సినిమాలు చూడటం, కొత్త స్నేహితులను పరిచయం చేసుకోవటం. అడ్రస్: కె. ఉమ, పెద్దకొండూర్ గ్రామము, చౌటుప్పల్ మండలం, నల్లగొండ 508 252.



పేరు: శ్రీరాం శ్రీధర్, వయస్సు: 19 సం.లు, చదువు: డిప్లొమా ఇన్ కంప్యూటర్ మరియు ఏ.యం.ఐ.ఇ. హాబీలు: ఫోటోగ్రఫీ, పుస్తక పఠనం, కలంస్నేహం, చిరునామా: 26/93 హారింగ్ రోడ్, మద్రాసు 600 030.

ఆలస్యాన్ని భరించలేని రెండు శరీరాలు అరనిమిశంలోనే వొక్కటిగా లీనమై పోయినాయి.

★ ★ ★

"అబ్బా! వుండు పద్మా! ఇంకాస్సేపు పడుకోనివ్వు." మళ్ళీ ముసుగుతన్ని పడుకున్నాడు వివేక్.

"లెమ్మంటుంటే... మీతో కాస్త పనుంది" మళ్ళీ ముసుగు తొలగించింది పద్మ.

"ఏమిటి?" లేచి కూచున్నాడు వివేక్ కళ్ళు నులుముకుంటూ.

"కూరలు తరగాలి. కాస్త ఈ కత్తికి పదును పెట్టివ్వు" అయిదు అంగుళాల కత్తిని వివేక్‌కి ఇచ్చింది పద్మ.

"పద్మా! ఈ కాస్తదానికే నన్ను నిద్రలేపాల. నీవు పెట్టుకోవచ్చుగా." విసుక్కుంటూ మళ్ళీ పడుకోబోయాడు వివేక్.

"ఆడాళ్ళు కత్తికి పదును పెడితే మరి మీ మగాళ్ళు దేనికి పనికొస్తారు? కూరలు తరగడానికా" టీజింగ్‌గా అంది పద్మ.

"అబ్బో! ఆడాళ్ళు అన్నిట్లో సమానం అంటారుగా మరి ఇదేంటో?" అడిగాడు వివేక్ వ్యంగ్యంగా!

పద్మ చేతిలోంచి కత్తిని తీసుకున్నాడు వివేక్. మంచమ్మీది నుంచి దిగి సిమెంట్ గోడపై కత్తిని అటు ఇటూ రాస్తూ పదును పెట్టసాగాడు.

"పోన్లెండి బాబు! మీతో వాదన చేస్తూంటే వొంటపని సున్న అవుతుంది."

"ఆ! అలారా దారికి. మగాళ్ళదే గెలుపని వొప్పుకో" కాలరు ఎగరేశాడు వివేక్.

"అవునండి స్వామి! మీదే గెలుపు" వివేక్‌ని వెనకాల్నుంచి కౌగిలించుకుని చెప్పింది పద్మ.

ముసిముసిగా నవ్వుకున్నాడు వివేక్.

కత్తిని చూస్తుంటే పద్మకి ఏదో స్ఫురించింది. "వివేక్! కత్తికి స్త్రీకి గల వుపమానం తెలుసా మీకు" అతని మరీ గట్టిగా అదుముకుంటూ అడిగింది పద్మ.

"ఏమిటట?"

"స్త్రీ కూడా కత్తిలాంటిదే! కత్తికి పదును పెట్టినట్టుగా స్త్రీకి కూడా పదును పెడ్తూండాలి. లేకపోతే మొండిపడిపోయి దేనికీ పనికిరాకుండా పోతోంది. లేదా మరే మగాడితోనో పదును పెట్టించుకుంటుంది."

వొక్కసారిగా ఘనీభవించిపోయాడు వివేక్. పద్మ చెప్పిన వుపమానంలోని నిగూడార్థం అర్థమవ్వగానే!

అప్రమత్తంగా అతని చేతిలోని కత్తి జారిపోయింది. ఏదో తెలీని కలవరం అతనిలో మొదలైంది.

అవేమీ గ్రహించని పద్మ, "వుండండి కాఫీ



## నిజమైన భార్య

డింపుల్, అంజు మహేంద్రు, టీనా మొదలైన వారందరితో వ్యవహారాలు నడిపి ప్రస్తుతం ఒంటరిగా ఉంటున్న మాజీ సూపర్ స్టార్ రాజేష్‌ఖన్నా నిజమైన భార్య ఎలా ఉండాలనే విషయమై ఇలా కామెంట్ వేసాడు— "పక్కమీద పచ్చిగా ఉండేదే నిజమైన పెళ్ళాం"

తెస్తాను" అంటూ క్రిందపడ్డ కత్తిని తీసుకుని వంటింట్లోకి వెళ్ళిపోయింది.

★ ★ ★

కూనిరాగాలు తీస్తూ కాఫీ కలిపింది పద్మ. కాఫీతో పాటు బిస్కెట్లు ట్రేలో పెట్టుకుని బెడ్రూంలోకి వచ్చింది. వివేక్‌ని చూడగానే ఆశ్చర్యపోయింది.

"ఏవిటి? అప్పుడే పెట్టేబేడా సర్దుకున్నారు. వారం రోజులుంటానన్నారుగా" ట్రే... టీపాయి మీద పెడ్తూ అడిగింది పద్మ.

ఏం చెప్పాలో తోచలేదు వివేక్‌కి. మౌనంగా డ్రెస్ చేసుకోసాగాడు.

ఏవిటి? ఏం చెప్పరేం??

"ఒక అర్జంటు పని గుర్తుకొచ్చింది వెళ్ళాలి." సూట్‌కేస్ చేతిలోకి తీసుకుంటూ చెప్పాడు వివేక్.

"కాఫీ తీసుకుని వెళ్ళండి" కాఫీ కప్పు అందించబోయింది పద్మ.

"ఏ! నాకేం వద్దు!" ట్రేలో రెండొందలు పెట్టి బయటికి నడిచాడు వివేక్.

"మళ్ళీ ఎప్పుడొస్తారు?"

వెనకనుంచి పద్మ మాట వినపడ్డా తిరిగి చూళ్ళేదు వివేక్. మళ్ళీ ఎప్పుడు రాకూడదనే నిర్ణయంతో వడివడిగా రైలుస్టేషన్‌వేపు నడిచాడు.

ఆ సమయంలో వివేక్ మస్తిష్కంలో ఒకే ఒక్క మాట గింగిర్లు తిరగసాగింది.

అది నా స్వంత కత్తికి నేనే పదును పెట్టు కుంటాను.

వేరే మగాడి చేత పదును పెట్టుకోనివ్వను.


అంటే అర్థం... నా స్వంత భార్యని నేనే సుఖపెట్టుకుంటాను. వేరే మగాడి వద్ద సుఖానికై వెళ్ళనివ్వను.

# ఇప్పుడే వస్తా!

'ఏమండీ! ఈ సంగతి విన్నారా?'

'ఏ సంగతీ?'

'మన పక్కింట్లో గౌరీ లేదూ. ఆదినారాయణ గారి రెండో భార్యండీ! అతనెంత పనికిరాని వాడైనా అలానా మరీ... దాన్ని చూస్తూనే ఎప్పుడో అనుకున్నాను, ఇలాంటి బాపతని...'



మరో రెండ్రోజుల్లో కనిష్ట కుమారుడి బర్త్‌డేపార్టీ ఉంది. ఆ అరేంజ్‌మెంట్స్ పర్యవేక్షణలో ఉన్న హర్ష 'ఉపోద్ఘాతాలొద్దు. అసలు విషయమేమిటో సూటిగా చెప్పు...' విసుక్కున్నాడు.

భార్య అతని పనులకు అడ్డంకిగా ఉంది. అదీ అతని చిరాకు!

భార్య ప్రస్తావిస్తున్న పొరుగింటి గౌరిని తను చాలామార్లు చూశాడు. తెల్లవారుఝామున మంచులో తడిసిన గులాబీపువ్వులా ఉండే ఆమె పక్కన భర్త ఉనికి పెద్దన్నయ్యలా లేదా మేనమామలా ఉంటుందే తప్ప ఇద్దరికీ ఈడుజోడు లేదు.

ఈ మిడిమేలపు రోజుల్లో వరకట్నాల బాధపడలేక కుందనపు బొమ్మలాంటి ఆ పిల్లను ముసలాడికిచ్చి కన్నవారు గొంతుకోశారని తను అనుకున్నవేళలు లేకపోలేదు.

ప్రస్తుతం భార్య ఆరాటంగా చెప్తూన్న దాన్ని బట్టి గజ్జలగుర్రం లాంటి ఆ పిల్ల కొంపదీసి ఏ కోడెగాడినో వెదుక్కొని చక్కా లేచిపోలేదు కదా...

హర్ష అంచనా అటుంచితే అసలు జరిగిన కథ ఇది...

చూస్తుంటే కుళ్ళు! నా ఏడుపు వాళ్ళకేం తెలుసు? ఈవాల్టి నుంచీ తంతనగా తొమ్మిదికాగానే ఇంట్లో ఉన్నావా సరి, లేకుంటే మా పుట్టింటికెళ్ళిపోవడం ఖాయం!

పడుచుపెళ్ళాం నిలదీస్తుంటే ముసలాయన విని పించీ, వినిపించనట్లుగా ఏదో సణిగాడు.

వాళ్ళ మధ్య కెళ్ళడానికి అది సందర్భం కాదని వాకిట్లోంచే వెనుతిరిగింది రమ.

తమ పిల్లాడి బర్త్‌డేపార్టీ గురించి కాస్త ముందుగా చెప్పడానికని అటువెళ్ళింది రమ.

అదే సమయాన లోపల 'నా ఖర్మం కాలి నిన్ను చేసుకున్నాను, నీతో ఒక అచ్చట, ముచ్చటా: రాత్రులు పెందరాళే ఇంటికేనాడైనా వచ్చావా? బార్‌లో పీకల మొయ్యా తాగొచ్చి ఎవరిని ఉద్ధరిస్తావు? నాకు చూస్తేనా నిద్రపట్టదు. చుట్టుపక్కల వాళ్ళకేమో రాత్రులు తెగ కష్టపడిపోయినట్లు ఎర్రబడ్డ నా కళ్ళను

ఇదే పొల్లుపోకుండా భర్తకు చెప్పి ఉపసంహారంగా 'ఆడదానికంత మదపిచ్చి ఉండకూడదు! నన్నే చూడండి, మీరెంత పోరుతున్నా అంత తేలిగ్గా లొంగుతానా...' స్వగతానికి దిగింది.

ఆమెతో మొహం మొత్తే సంసార సుఖానికి నోచుకోలేదు హర్ష. శోభనం నాడే ఆమెతో చవిచూసిన చేదు అనుభవం జన్మలో మరచిపోలేనిది.

ఆ సాహచర్యంతోనే ముగ్గురు సంతానాన్ని కళ్ళ చూడటం హర్షకు నేటికీ అచ్చెరువు గొలిపే విషయం!

లోకంలో స్త్రీలంతా ఆమెను పోలి ఉండాలనే శాడిస్టిక్ తత్వం!

ఇలా ప్రకృతికే విరుద్ధ పోకడతో ప్రేగే రమ, తమ స్త్రీ జాతికే తలవంపులు తెచ్చేదని గుర్తించకపోగా... గురివింద సామెతగా పక్కింటి గౌరిని దుయ్యపట్టే ధోరణిని సహించలేనట్లు ఏదో అర్జంట్ పనున్నవాడిలా నటిస్తూ 'ఇప్పుడే వస్తా!' అంటూ అవతలికి జారుకున్నాడు హర్ష.

— వి.ఎం.ఎస్. స్వాతి.